www.quicktodaynews.com

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 149 | సోమవారం, ఫిబ్రవరి 19 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## ప్రాజెక్టు నిర్మాణంలోనే

# తెలంగాణకు ద్రోహం

**ఆంధ్రా పెత్తనంతో వారికి అనువుగా నిర్మాణం**

**ఎగువన ఎడమకాల్వ, దిగువన కుడికాల్వ ఏర్పాటు**

**300 అడుగుల కంటే తక్కువగా నీరు ఉన్నా ఆంధ్రాకు నీళ్లు**

**510 అడుగుల కంటే ఎక్కువగా ఉంటేనే తెలంగాణకు నీళ్లు**

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకూ ఇష్టానుసారంగా నీళ్ల తరలింపు**

**మన వాటా నీటిని రెండు పంటలకు ఇచ్చిన బీఆర్ఎస్ సర్కార్**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో సాగర్ డ్యాం కేంద్రం ఆధీనంలోకి..**

**మళ్లీ తెలంగాణ ప్రజలకు తప్పని నీటి కష్టాలు**



**నందికొండ :** నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్తే రానున్న రోజుల్లో దీని పరిధిలోని తెలంగాణ ఆయకట్టు భూములు బీళ్లుగా మారుతాయని మాజీ ఇరిగేషన్ ఇంజినీర్లు హెచ్చరిస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం నుంచే తెలంగాణకు అన్యాయం జరిగిందని గుర్తుచేస్తున్నారు. పూర్తిగా తెలంగాణకు ఉపయోగపడే విధంగా నిర్మించాల్సిన నాగార్జునసాగర్ డ్యాంను 40 కిలోమీటర్లు ముందుకు తీసుకొచ్చి ఆంధ్రా ప్రాంతానికి ఎక్కువ లాభం చేకూరేలా నిర్మించారని వివరిస్తున్నారు. తెలంగాణకు నీళ్లు పారే ఎడమకాల్వను 510 అడుగుల కంటే ఎక్కువగా నీరు ఉంటేనే వాడుకొనేవిధంగా, ఆంధ్రా ప్రాంతానికి వెళ్లే కుడికాల్వను 300 అడుగుల కంటే తక్కువగా నీరు ఉన్నా వాడుకొనే విధంగా ఏర్పాటుచేశారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రా పాలకులు తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను ఇవ్వకుండా కేఆర్ఎంబీకి తప్పుడు లెక్కలు చూపుతూ తమ ప్రాంతానికి తరలించుకొనిపోయారని గుర్తుచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితిలో మార్పు వచ్చిందని వివరిస్తున్నారు. గత పదేండ్లలో కృష్ణానది నుంచి తెలంగాణకు రావాల్సిన వాటాను కచ్చితంగా వాడుకుంటూ, ఎడమకాల్వ పరిధిలోని లక్షల ఎకరాల ఆయకట్టుకు ఏటా రెండు పంటలకు సాగునీరు అందించిందని గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు నాగార్జునసాగర్‌ను కేఆర్ఎంబీకి అప్పగిస్తే రానున్న రోజుల్లో తెలంగాణలోని సాగు భూములు నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుందని, భూములన్నీ బీళ్లుగా మారుతాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

**నాగార్జునసాగర్‌పై ఆంధ్రా పెత్తనం**

తెలంగాణ ఆధీనంలో ఉండాల్సిన నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణను అడ్డుకునేందుకు ఇటీవల ఆంధ్రా పాలకులు పోలీస్ బలగాల సాయంతో అర్ధరాత్రి డ్యాంపైకి చొరబడింది. ఇదే అదునుగా భావించిన కేంద్రం నాగార్జుసాగర్‌ను కేఆర్ఎంబీ ఆధీనంలోకి తీసుకెళ్లే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. డ్యాం కేంద్రం ఆధీనంలోకి వెళ్తే ఆంధ్రా పాలకులు గతంలో మాదిరిగానే నీటిని ఇష్టానుసారంగా తరలించుకుపోతారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటా రాకపోవడంతో ఎడమకాల్వ ఆయకట్టు భూములు బీళ్లుగా మారుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నాగార్జునసాగర్‌ను సీఆర్పీఎఫ్ బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నప్పటి నుంచి తెంలగాణ బలగాలను డ్యాంపైకి అనుమతించడం లేదు. విధుల్లోకి వెళ్లే తెలంగాణ ఉద్యోగులు కేవలం 13వ గేటు వరకే వెళ్తున్నారు. అది దాటి వెళ్లాలంటే 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రా ప్రాంతం మాచర్లలోని తమ కమాండెంట్ దగ్గరకు వెళ్లి అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో కుడికాల్వ గేట్లకు సంబంధించి విద్యుత్తు సరఫరా, ఆపరేటింగ్ అంతా తెలంగాణ నుంచే జరిగేది. సీఆర్పీఎఫ్ బలగాలు రాగానే ఆంధ్రా పాలకులు కుడికాల్వ నిర్వహణను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇప్పుడే పరిస్థితులు ఇలా ఉంటే కేంద్రం ఆధీనంలోకి నాగార్జునసాగర్ డ్యాం వెళ్తే తెలంగాణకు నీటి కష్టాలు తప్పవు.

## ప్రాజెక్టులపై అడ్డగోలుగా సర్కారు దుష్ప్రచారం

**తప్పుల తడకగా ఆయకట్టు వివరాలు**

**కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై కాంగ్రెస్ సర్కారు అసత్యాలు**

**ఇన్వెస్టిగేషన్ పూర్తికాకుండానే కాళేశ్వరంపై బురదజల్లే యత్నాలు**

**ఎన్‌డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికలే సాకు**



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో 'ఖర్చు బారెడు ఫలితం జానెడు' అన్నట్టుగా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగిందని, రూ.వేల కోట్లు ఖర్చుతో నిర్మించిన ప్రాజెక్టుల్లో అసలు ఆయకట్టే లేదని, కేవలం కొన్ని ప్రాజెక్టుల్లోనే నామమాత్రపు ఆయకట్టు సాధించారని ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు అడ్డగోలు వా దన చేస్తున్నది. కొన్ని ప్రాజెక్టులపై చేసిన ఖర్చు, పారిన ఆయకట్టు వివరాలతో ప్రజల ను నమ్మించే ప్రయత్నం చేస్తున్నది. కానీ, ఈ వాదనలో ఏమాత్రం వాస్తవం లేదని, బీఆర్ఎస్ కీర్తిని మసకబార్చేందుకే రేవంత్‌రెడ్డి సర్కారు ఈ అసత్య ప్రచారానికి తెరలేపిందని స్పష్టమవుతున్నది. వాస్తవానికి ఏ సాగునీటి ప్రాజెక్టు నిర్మాణంలో అయినా తొలుత హెడ్‌వర్క్స్ (డ్యామ్‌లు, బరాజ్‌లు, స్పిల్‌వే గేట్లు, జలాశయాల పనులు) పూర్తి చేస్తారు. ఎత్తిపోతల పథకాలైతే పంప్‌హౌస్‌లు, సర్జిపూల్స్, విద్యుత్తు సబ్‌స్టేషన్లు, విద్యుత్తు లైన్లు, డెలివరీ సిస్టర్న్‌లు తదితర అనుబంధ నిర్మాణాలు పూ ర్తి చేస్తారు. వాటి పైనే ప్రభుత్వాలు నిధులు ఖర్చు చేస్తాయి. ఆ తర్వాతనే ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణాన్ని చేపడతాయి.ఎం దుకంటే.. అవి నిర్మించకుండా ఆయకట్టుకు నీరివ్వలేరు కాబట్టి. ఉమ్మడి ఏపీలో నిర్మితమైన నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, జూరాల తదితర ప్రాజెక్టుల పనులు ఇదే రీతిలో జరిగా యి. 1963లో శంకుస్థాపన జరిగిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో హెడ్‌వర్క్స్ పూర్తయిన తర్వాత 1975లో తొలిసారి 25 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు విడుదల చేశారు. ఆ తర్వా త దశల వారీగా ఆయకట్టును పెంచుతూ పో యారు. తద్వారా 2008-09 నాటికి ఆయకట్టు 9 లక్షల ఎకరాలకు చేరుకున్నది. అంతే తప్ప ఈ మొత్తం ఆయకట్టు ఒకేసారే సాగులోకి రాలేదు.

## మేడారంలో వరుస

# ప్రమాదాలు

### రెండు రోజుల వ్యవధిలో ఇద్దరి మృతి

**ములుగు:** ములుగు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ లేక వరుసగా వాహన ప్రమాదాలు జరుగుతున్నా యి. రెండు రోజుల వ్యవధిలో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. శుక్రవారం జంగాలపల్లి వద్ద కారు ఢీకొట్టి మహిళ మృతి చెందగా, శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన యూటర్న్ వద్ద బస్సు ఢీకొని కానిస్టేబుల్ మృతి చెందా డు. ప్రతి రెండేండ్లకోసారి జరిగే మేడారం మహా జాతరకు ముందస్తు మొక్కులు చెల్లించేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులు వస్తున్నారు.



163వ జాతీయ రహదారి కావడంతో సుదూర ప్రాంతాల నుంచి ప్రైవేటు వాహనాల్లో వస్తున్నారు. అయితే.. జిల్లా కేంద్రంలో ఎక్కడ యూటర్న్‌లు ఉన్నా యో తెలియక వేగంగా వెళ్తున్నారు. దీంతో యూటర్న్‌ల వద్ద రోడ్డు దాటే ప్రయత్నం చేసే వారికి ప్రమాదం తప్పడం లేదు. దీనికితోడు డివైడర్ మధ్యలో మొక్కలను ఏర్పాటు చేసి వాటికి రక్షణగా కంచెను నిర్మించారు. ఈ కంచెకు కొందరు వ్యాపారులు, రాజకీయ నేతలు, స్వ చ్ఛంద సంస్థల వారు, ప్రైవేటు కంపెనీల వా రు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వీటి కారణం గా రోడ్డు దాటే వారికి అటుగా వచ్చే వాహనం కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

## సీపీఐలో నామినేటెడ్

# పదవుల చిచ్చు

**అన్ని పదవులు అగ్రవర్ణాలకేనా?**

**బీసీ, ఎస్సీ, ఎస్టీవర్గాల్లో అసంతృప్తి**

**తమకూ వాటా ఇవ్వాలని డిమాండ్**

**హైదరాబాద్ :** నామినేటెడ్ పోస్టుల అంశం సీపీఐ నేతల్లో చిచ్చురేపుతున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో భాగంగా సీపీఐకి ఒక ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీ, రెండు కార్పొరేషన్ పదవులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఒప్పుకున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినా నామినేటెడ్ పోస్టులపై స్పష్టత ఇవ్వకపోవడంపై సీపీఐ నేతల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నది. మరోవైపు నామినేటెడ్ పదవుల విషయంలో సీపీఐలో సామాజిక న్యాయం అనే నినాదం తెర మీదకు వస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించనున్న నామినేటెడ్ పోస్టులను అగ్రవర్ణాలకే కట్టబెట్టకుండా తమకూ వాటా ఇవ్వాలన్న డిమాండ్ బీసీ, ఎస్సీ, ఎస్టీ నేతల నుంచి వ్యక్తమవుతున్నది. ఇప్పటికే ఎమ్మెల్యే పదవి కూనంనేని సాంబశివరావుకు దక్కిందని, ఎమ్మెల్సీ పదవితోపాటు రెండు కార్పొరేషన్ల పదవులను కూడా అగ్ర కులాలవారికే కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అసంతృప్తి వ్యక్తమవుతున్నది. పార్టీకి వచ్చే మూడు పదవులను చాడ వెంకట్‌రెడ్డి, కే శ్రీనివాస్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి వంటివారికే ఇస్తే ఇతర సామాజికవర్గాల నేతలు పార్టీకి దూరమయ్యే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ఈ ముగ్గురిలో ఒకరికి ఎమ్మెల్సీ, ఇద్దరికి కార్పొరేషన్ పదవులు దక్కుతాయని ప్రచారం జరుగుతున్నది. బాల నర్సింహ, బాల మల్లేశ్, ఎలికంటి సత్యం, ఈటె నర్సింహ వంటి వారికి ఒక్కసారైనా అవకాశం ఇస్తారా? లేదా? అన్న చర్చ పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీ సీపీఐకి రెండు కార్పొరేషన్ పదవులు ఇస్తే వాటిలో ఒకటి మీడియా అకాడమీ ఉంటుందని చెప్తున్నారు. ఈ పదవికి శ్రీనివాస్‌రెడ్డి పేరును ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు సమాచారం. ఉమ్మడి రాష్ట్రంలో ఒకసారి ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా వ్యవహరించిన శ్రీనివాస్‌రెడ్డికి మళ్లీ ఇప్పుడు కూడా అదే పదవి ఎందుకు? ఇంకా ఏదైనా మంచి పదవి ఇవ్వాలన్న డిమాండ్ పార్టీ శ్రేణుల నుంచి వినిపిస్తున్నది. పార్టీ కోటాలోనే మీడియా అకాడమీ పదవిని భర్తీ చేస్తే ఒక్క కార్పొరేషన్ పదవి మాత్రమే దక్కుతుందని, దీనిని స్వతంత్ర పదవిగా పరిగణించాలని సీపీఐ నేతలు కోరుతున్నారు.

**పైరవీల జోరు :** సీపీఐ నేతలు కూడా పార్టీలో ఇప్పుడున్న పరిస్థితుల నేపథ్యంలో ఎవరికి వారే పైరవీలు చేసుకుంటున్నారు. కొంతమంది నేతలు నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌లో కీలకమైన నేతల వద్దకు వెళ్లి కలుస్తున్నారు.

## గత ప్రభుత్వాల నిర్ణయాలను

# కొనసాగిస్తం

**అగ్నిమాపకశాఖ కార్యాలయ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్**

**హైదరాబాద్ :** 'మతకల్లోలాల నుంచి తెలంగాణను, హైదరాబాద్‌ను గత ప్రభుత్వాలు బయటపడేశాయి. ఈ రోజు గొప్ప స్థాయిలో మన హైదరాబాద్ నగరాన్ని నిలిపాయి. చంద్రబాబు నాయుడు, రాజశేఖర్‌రెడ్డి, కేసీఆర్ వంటి వారి రాజకీయాలు ఎలా ఉన్నా.. హైదరాబాద్ నగర అభివృద్ధి విషయంలో ఎవ్వరూ రాజీపడలేదు. అందుకే గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను కొనసాగిస్తాం. అందరి అపోహలు తొలగిస్తాం. వారి ముగ్గురి అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని.. హైదరాబాద్‌ను వేగంగా నడిపించేందుకు మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం నానక్‌రామ్‌గూడలో రాష్ట్ర అగ్నిమాపక విభాగం ప్రధాన కార్యాలయ భవనాన్ని సీఎం ప్రారంభించారు. దేశానికి ఆదాయం అందించటంలో తెలంగాణ రాష్ట్రం కీలకంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు.

## అన్నారం బరాజ్ గేట్లు ఎత్తడంతో భారీ వరద

**దెబ్బతిన్న పియర్స్ చుట్టూ చేరుతున్న నీరు**

**మేడిగడ్డ వద్ద కానరాని అధికారుల అప్రమత్తత**

**మహదేవపూర్:** కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని మేడిగడ్డ బరాజ్‌ను వరద ప్రవాహంలో కొట్టుకుపోయేలాచేసి, దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంగా చిత్రించే కుట్రలు తీవ్రతరమయ్యాయి. బరాజ్‌కు రిపేర్లు చేయకుండా తాత్సారం



చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, తాజాగా మేడిగడ్డ (లక్ష్మీ) బరాజ్‌కు అన్నారం బరాజ్ నుంచి భారీగా నీటిని వదిలింది. శనివారం 10 గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేసింది. అన్నారం బరాజ్ నుంచి వస్తున్న వరద నీరు, ఎగువన ఉన్న మహారాష్ట్రలోని ప్రాణహిత నది ద్వారా కలిసి మొత్తం 19,430 వేల క్యూసెక్కుల వరద మేడిగడ్డ బరాజ్‌వైపు వస్తున్నది. దీంతో మేడిగడ్డ బరాజ్‌లోని మొత్తం 85 గేట్లకుగాను ప్రస్తుతం 59 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో దిగువకు విడుదల చేస్తున్నారు.

## ఈ నెల 24,25 తేదీలలో సెపక్ తక్రా అంతర్ జిల్లాల ఛాంపియన్‌షిప్ పోటీలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (క్విక్ టుడే) :**
ఈ నెల 24, 25 తేదీల్లో 9వ సబ్ జూనియర్, జూనియర్ అంతర్ జిల్లాల సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ పోటీలు నల్లగొండ నాగార్జున డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్.ప్రేమ్ రాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెరిక సురేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని మేకల అభినవ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన క్రీడలను ప్రారంభిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే క్రీడలకు అనుకూలంగా మైదానాలు సిద్ధం చేస్తున్నామని, క్రీడాకారులకు వసతి కల్పిస్తున్నామని వివరించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే తెలంగాణ సెపక్ తక్రా అసోసియేషన్ ఏర్పాటు చేశామని వివరించారు. క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి జిల్లాల వారీగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సెపక్ తక్రా జిల్లా కార్యదర్శి జరిపుద్దీన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ స్టేడియంలో ఈనెల 19న సాయంత్రం 4 గంటలకు జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14,19 సంవత్సరాల బాల, బాలికలు అర్హులని ఆధార్ కార్డుతో హాజరుకావాలని కోరారు. వివరాలకు సెల్ నెంబర్ 6302786896 కు ఫోన్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జరీపుద్దీన్ కోఆర్డినేటర్ బి వెంకటేష్ జాతీయ క్రీడాకారులు నికేష్ కుమార్ పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజీలో యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో చిగురు కార్యక్రమం




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (క్విక్ టుడే) :**
నల్లగొండ పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలలో యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో చిగురు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీ గోనా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ
కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో ఉచితం గా ట్యూషన్ (అభ్యాసిక) నిర్వహించి వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించి ఉచితంగా బ్యాగులు పుస్తకాలు నోట్ బుక్ లు అందించడం జరుగుతుంది. అదేవిధంగా చిన్నప్పటినుండే విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దుతూ దేశభక్తి నేర్పిస్తూ, సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ కుటుంబ విలువలు నేర్పిస్తూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆదివారం నిర్వహించిన చిగురు కార్యక్రమంలో 24 ప్రభుత్వ పాఠశాలల నుండి 600 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారులు ఆటపాటలతో ముగ్గుల పోటీలతో ఉత్తేజ పరచడం జరిగింది. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేసినట్లు కార్యక్రమ నిర్వాహకులు మెగావత్ స్వామి నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి మహాత్మా గాంధీ యూనివర్సిటీ, ప్రభుత్వ డిగ్రీ మహిళా కాలేజ్, ప్రభుత్వ బాలుర కళాశాల విద్యార్థులు వాలంటీర్స్ గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ యూత్ ఫర్ సేవా కోఆర్డినేటర్ స్వరూప, సునీల్, వెంకట్, తిరుపతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

### - రూ.10 లక్షలు అందజేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (క్విక్ టుడే) :**
నల్లగొండ మున్సిపాలిటీ ఓల్డ్ సిటీ హనుమాన్ నగర్ లో నూతనంగా నిర్మించే శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి రూ. 25 లక్షల విరాళం అందిస్తాను అని హామీ ఇచ్చి ఆదివారం రూ. 10లక్షల విరాళం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ద్వారా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయంలో ప్రతిష్టించిన 18 అడుగుల హనుమాన్ విగ్రహం కూడా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ భైరగోని రాజా గౌడ్, నల్లగొండ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్వర్లు (దేవుని వెంకన్న) మద్ది శ్రీను మామిడి కార్తీక్, శేఖర్ పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి

# రూ.11లక్షల భారీ విరాళం

### గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 18.(క్విక్ టుడే) :**

నల్గొండ పట్టణం పాతబస్తీలోని శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి,గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి రూ. 11 లక్షల విరాళాన్ని అందజేశారు. నల్గొండలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన్ను కలిసిన ఆలయ కమిటీ సభ్యులకు రూ. 11 లక్షల రూపాయలు విరాళాన్ని అందజేశారు. గుత్తా అమిత్ రెడ్డి తన తాత పేరు మీద ఏర్పాటు చేసిన గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజల మనసులు దోచుకుంటున్నారు.
. బడికి, గుడికి, విద్యా, వైద్యానికి, ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇలా తనకు తోచిన ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ ఇప్పించారాయన. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు చేసి ఆర్థిక చేయూత కోసం ఎదురుచూస్తున్న ఆడపడుచులకు ఇటీవల ఉచితంగా కుట్టుమిషన్లు,



బ్యూటీషియన్ కిట్లు అందజేశారు. కరోనా కాలంలోనూ గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరఫున ఆక్సిజన్ వెంటిలేటర్లు, మెడిసిన్స్, నిత్యావసర సరుకులు అందించారు గుత్తా అమిత్ రెడ్డి. తాజాగా నల్గొండ పాతబస్తీలోని అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి 11లక్షల రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించిన గుత్తా అమిత్ రెడ్డిని కమిటీ సభ్యులు అభినందించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అభయాంజనేయ స్వామి ఆశీస్సులు కలగాలని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ఆ భగవంతుడు వారికి తోడ్పాటు అందించాలని కోరుకున్నారు.

# టాలెంట్ టెస్ట్‌లతోనే విద్యార్థుల్లో భయం దూరం

### - నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (క్విక్ టుడే) :**

పదోతరగతి విద్యార్థులలో టాలెంట్ టెస్ట్‌లు భయాన్ని దూరం చేస్తాయని నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ నల్గొండ జిల్లా, టాలెంట్ టెస్ట్ పరీక్షను నల్గొండ పట్టణ కేంద్రంలో కొన్ని సెంటర్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి హాజరై గౌతమ్ మోడల్ స్కూల్లో ప్రశ్న పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి శివరాం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కంటే ముందు ఇలాంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పుడూ పోరాటాలకే కాకుండా ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం. హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులందరూ ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే కష్టపడి






కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఇలాంటి టాలెంట్ టెస్ట్‌ల్లో ప్రతి ఒక్కరూ మంచి ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో మంచి పాయింట్స్ సాధించాలన్నారు. విద్యార్థులందరూ శ్రమించి చదివితే విజయం అనేది బానిసవుతుందని పిలుపునిచ్చారు. ఇలాంటి ప్రతిభ పరీక్షల్లో పాల్గొనడం వల్ల ఇప్పటివరకు ఎంత చదివాం.. ఇంకా ఏవిధంగా చదివితే విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామనే విషయం తెలుస్తుందన్నారు. ఈ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ అడ్వాన్సుగా శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు, మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గుట్కా పాన్ లాంటి చెడు అలవాట్లను దూరంగా ఉండాలని హితబోధ చేశారు. భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, గౌతమి మోడల్ విద్యా సంస్థల చైర్మన్ రమేష్ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, రాష్ట్ర గర్ల్స్ కమిటీ సభ్యురాలు స్పందన, శిరీష, శ్రీధర్ కల్పన ,రాధిక, అంజలి, బిందు మాధవి, దేవి, రేణుకా తదితరులు పాల్గొన్నారు.

# 20న సుందర విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర భూ సదస్సు

### - జయప్రదం చేయాలని కోరిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 18 (క్విక్ టుడే) :**

భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలని జరుగు భూ పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య పేదలకు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు ఇల్లు లేని పేదలంతా ప్రభుత్వం పడవగా ఉన్న ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదల పైన అక్రమ కేసులు పెట్టి గుడిసెలను తొలగించడం అనేది జరిగింది కొన్నిచోట్ల గుడిసెలను ప్రభుత్వ యంత్రాంగం తగలబెట్టి పేదలని భయభ్రాంతులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భూమిలేని పేదలకు 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు కట్టిస్తాం అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి అది మరిచిపోయి భూస్వాములకు మద్దతుగా నిలబడ్డ దుస్థితి దీన్ని బట్టి అర్థమవుతుందని ఆయన తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ కట్టిస్తాం పేదలకు అని చెప్పి ఎక్కడ కూడా రాష్ట్రంలో ఇవ్వలేదని అనేక ప్రాంతాల్లో




నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్హులకు ఇవ్వాలని కోరారు. హైదరాబాదు చుట్టూ లక్షలాది ఎకరాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసి ఎట్లాంటి నిర్మాణాలు చేపట్టకుండా పడవగా ఉంచడం అనేది జరిగింది అట్టి భూమిని భూమిలేని పేదలందరికీ కౌలుకు ఇప్పించి సాగులోకి తీసుకురావాలని ఇప్పటికే లక్షలాది ఎకరాలలో వ్యవసాయం చేయకపోవడం మూలంగా ఉప్పు, పప్పు ఇతర వస్తువుల దిగుమతి పడిపోయి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోకుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఉన్న భూములు అన్నిట్లో జెండాలు పాతి సేద్యంలోకి తెస్తామని తెలిపారు. ఈనెల 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు భూ సదస్సులో రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా , భూ ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని నిరుపయోగంగా ఉన్న భూములన్నిటిని భూ పోరాటం ద్వారా పేదలకు పంపిణీ చేస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య, నాయకులు దండంపల్లి సరోజ, కంబాలపల్లి ఆనంద్, ఉడుగుండ్ల రాములు తదితరులు పాల్గొనరు.

## అయోధ్య బాలరాముడిని దర్శించుకున్న మాజీ మంత్రి తలసాని

**హైదరాబాద్ :** అయోధ్య రామమందిరాన్ని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అయోధ్య ఎమ్మెల్యే రాంచ౯ందర్ బిదాయితో కలిసి బాలరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు తల సాని శ్రీనివాస్ యాదవ్. పూజల అనంతరం ట్రస్ట్ సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించారు. హనుమాన్ గుడిని సందర్శించి, పూజలు చేశారు. అక్కడే ఉన్న గురూజీ రాజుదాస్ వద్ద తలసాని ఆశీర్వాదం తీసుకున్నారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# పుతిన్‌ను విమర్శిస్తే అంతే సంగతి..

## ఈ అంతుచిక్కని మరణాల వెనుక ఏదైనా కుట్ర ఉందా..?



**న్యూఢిల్లీ:**రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను విమర్శించిన వాళ్లు అనూ హ్య రీతిలో ప్రాణాలు కోల్పోతున్నారు. గత రెండు దశాబ్దాల్లో ఇలాంటి మరణాలు అనేకం సంభవించాయి. తాజాగా రష్యా ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ కూడా మృతిచెందాడు. ఆయన మరణం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నావల్నీ మృతికి పుతిన్ కారణమని ఆయన భార్య, మద్దతుదారులు సహా అమెరికా, కెనడా దేశాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పుతిన్‌ను విమర్శిస్తే ఏదో ఒక రూపంలో మృత్యువు ముంచుకు రావ డమనేది అంతుచిక్కని అంశంగా మారింది. ఈ మరణాల్లో పుతిన్ కుట్ర ఉందా..? లేదంటే యాదృచ్ఛికంగానే అలా జరుగుతుందా..? అనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా ఉం ది.పుతిన్ హయాంలో ఆయనను విమర్శించిన ఎంతో మంది రాజకీయ, సామాజిక, వ్యాపార ప్రముఖులు అనుమానాస్పద రీతిలో మృతి చెందారు. ఎవరిని ఏ రూపంలో మృత్యువు కబ లించిందో ఇప్పుడు తెలుసుకుందాం..ప్రిగోజిన్ రష్యా కిరాయి సైన్యంగా పేరొందిన వాగ్నర్ గ్రూప్‌నకు ప్రిగోజిన్ నాయకత్వం వహించాడు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో ఈ గ్రూప్ కీలకంగా వ్యవ హరించింది. గత ఏడాది చివర్లో రష్యా సైనిక నాయకత్వంపై ప్రిగోజిన్ తిరుగుబాటు చేయడం సంచలనం సృష్టించింది. అయితే దీనిపై వెనక్కి తగ్గిన ప్రిగోజిన్ బెలారస్‌లో ఆశ్రయం పొందారు. పుతిన్, ప్రిగోజిన్ మధ్య గొడవ సద్దుమణిగిందని బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో వెల్లడించారు. ఆ తర్వాత కొద్ది రోజులకే ప్రిగోజిన్ విమాన ప్రమాదంలో మరణి ంచారు. పైలట్లు సహా అతడి అంగ రక్షకులు 10 మంది ఈ ప్రమాదంలో మృతిచెందారు.బోరిస్ నెమత్సోవ్%రష్యా ప్రధాని గా పనిచేసిన బోరిస్‌ను 2015లో క్రెమ్లిన్ దగ్గర్లోని మాస్కో వంతెన వద్ద కొంతమంది వ్యక్తులు కాల్చిచంపారు. ఈ ఘట నలో చెచెన్‌కు చెందిన ఐదుగురిని రష్యా భద్రతా బలగాలు అరె స్టు చేశాయి. అయితే దీని వెనుక ఎవరున్నారనేది మాత్రం కనిపెట్టలేకపోయాయి. 2014లో క్రిమియాను ఉక్రెయిన్ నుంచి రష్యా స్వాధీనం చేసుకోవడంపై ప్రతిపక్షాలు చేపట్టిన నిరసనల్లో బోరిస్ పాల్గొన్నాడు. అంతేగాక పుతిన్ నిర్ణయాలపై తరచుగా విమర్శలు చేశాడు.అన్నా పొలిట్‌కోవ్‌స్కాయ రష్యన్ జర్నలిస్ట్ అన్నా పొలిట్‌కోవ్‌స్కాయను 2006లో ఆమె అపార్ట్‌మెంట్‌లో కొం దరు దుండగులు అతి కిరాతకంగా హత్య చేశారు. దేశాధ్యక్షుడు పుతిన్, చెచెన్ నాయకుడు రంజాన్ కదిరోవ్‌లపై తరచూ ఆమె విమర్శలు చేసేవారు. అప్పట్లో అన్నా మృతి తరావ్త రష్యాలో ప్రతికా స్వేచ్ఛపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.అలెగ్జాండర్ లిట్వినెంకో %అలెగ్జాండర్ లిట్వినెంకో రష్యన్ ఫెడరల్ సెక్యూరిటీ ఏజెంట్‌గా పనిచేసేవారు. 1999లో మాస్కో అపార్ట్‌మెంట్ బాంబు దాడులకు పుతిన్ కారణమని ఆరోపించారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించారు. 2006లో లండన్‌లో ఇద్దరు రష్యన్ ఏజెంట్లతో కలిసి టీ తాగిన తర్వాత ఆయన మరణించారు. అలెగ్జాండర్ తాగిన టీలో విషం కలిపారనే వార్తలు అప్పట్లో గుప్పుమన్నాయి.మరికొందరు కూడా..వీళ్లేగాక మరికొందరు కూడా అనూహ్యంగా ఆత్మహత్యకు పాల్పడగా.. ఇంకొందరు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. రష్యా వ్యాపారవేత్త, ఎంపీ ఆంటోవ్ 2022 డిసెంబరులో ఒడిశాలోని రాయగడ హొటల్‌లో మరణించారు. అంతకు కొద్దిరోజుల ముందు నౌకా రంగ దిగ్గజ వ్యాపారవేత్త అలెగ్జాండర్ బుజెకోవ్ ఒక సబ్‌మెరైన్ ఫ్లోటింగ్ ఫంక్షన్‌లో హఠాత్తుగా మృతిచెందారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన లుక్ ఆయిల్ ఛైర్మన్ రావిల్ మాగ్నోవ్.. గది కిటికీ నుంచి దూకి ప్రాణాలు తీసుకున్నాడు. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన రెండో రోజే గ్యాజ్‌ప్రామ్ యూనిఫైడ్ సెటిల్మెంట్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అలెగ్జాండర్ ట్యూల్కోవ్ అనుమానాస్పద స్థితిలో మర ణించాడు. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన నాటి నుంచి పుతిన్ విమర్శకుల్లో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. రష్యా అధికారులు వీటిని ఆత్మహత్యలు, ప్రమాదాలుగా చెబుతున్నారు. ఇప్పటివరకు అనుమానాస్పద రీతిలో లేదా హఠాత్తుగా వివిధ కారణాలతో మరణించిన రష్యా రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు ఏదో ఒక సందర్భంలో పుతిన్‌పై విమర్శలు చేసిన వారే.

# రైతు ఆందోళనలో రాజకీయ

## నాయకులకు మైకులు కట్..!

**న్యూఢిల్లీ :** హర్యాణా సరిహద్దులో జరుగుతున్న రైతుల ఉద్యమాన్ని రాజకీయాలకు వాడుకుని లబ్ది పొందుతున్నారని, రైతునేతలు కొత్త రూల్స్ అమలు చేస్తున్నారు. దాంతో రాజకీయ నాయకులకు వాళ్ళ రూల్స్ మింగుడు పడటక, బతుకు జీవుడా అంటూ అక్కడి నుంచి వెళ్ళి పోతున్నారు. మద్దతు ధరల కోసం జరుగుతున్న రైతుల ఆందోళన నేటికి ఆరవ దశకు చేరుకున్న విషయం తెలిసిందే. నిరసనల కార్యక్రమాల్లో వేలల్లో రైతులు పాల్గొంటున్నారు. దీంతో రైతు నేతలందరూ కలిసి ఓ నిర్ణయానికి వచ్చారు. ఏ పార్టీ నాయకుడు అయినా వచ్చి ఉద్యమానికి మద్దతు ఇవ్వవచ్చని, తాము కూడా గౌరవిస్తామని,కానీ వేదికపై కుర్చీ ఇవ్వడం కాని, స్వాగతించడం కాని చేయబోమని, అంతే కాకుండా వేదిక పైనుంచి మాట్లాడేందుకు, వారికి మైకు ఇవ్వబోమని రైతు నేతలు ప్రకటించారు.రాజకీయ నాయకులు తప్ప, సమాజానికి చెందిన ఇతర రంగాలలో సేవ చేసే ఎవరైనా వేదికపై నుండి ప్రసంగాలు చేయవచ్చన్నారు. ప్రతిరోజూ హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ నుండి రైతు నాయకులు వచ్చి వేదికపై నుండి తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారని మీకు తెలియజేద్దాం.

రోజూ పదుల సంఖ్యలో రైతు నాయకులు వచ్చి వేదికపై తమ పేర్లను రాసి రైతులకు మద్దతుగా నిలుస్తున్నట్లు ప్రకటిస్తున్నారు. కానీ వారు మద్దతిచ్చినట్లు ప్రకటిస్తూ రాజకీయ లబ్ది పొందేందుకే చూస్తున్నట్లు రైతు నాయకులు భావించి మైకు మాత్రం ఇవ్వబోమన్నారు.రైతులను అడ్డుకునేందుకు శంభు సరిహద్దులో, పంజాబ్ సరిహద్దులో పోలీసులు బ్లాక్‌ను ఏర్పాటు చేశారు. కానీ దానిని రైతులు దాటుకుని ముందుకు వచ్చేశారు. మరో వైపు హర్యానాలో సరిహద్దువద్ద పోలీసులు పటిష్టంగానే పహరా కాస్తున్నారు. రైతులను లోనికి అనుమతించటం లేదు. దానిని దాటి రావటానికి అనేక ప్రయత్నాలు చేయగా, పోలీసులు టియర్ గ్యాస్ తోనూ, రబ్బరు బుల్లెట్లను ప్రయోగించి నిలువరించారు.పెరుగుతున్న మహిళా రైతుల సంఖ్యఉద్యమం పెరుగుతున్న కొద్దీ



మహిళా రైతుల సంఖ్య మరింత పెరుగుతోంది. మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూభోజన ఏర్పాట్లలో సహకరిస్తున్నారు. రైతు కుటుంబాలకు చెందిన మహిళలు తమ పిల్లలతో కలిసి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వాస్తవానికి, పంజాబ్ నుండి రైతులు అధికంగా ఉద్యమంలో పాల్గొంటున్నారు. అమృత్‌సర్, లూథియానా, ఫిరోజ్‌పూర్ ప్రాంతాల రైతులు ఎక్కువగా వచ్చారు. గత 5 రోజులుగా రైతులందరూ కుటుంబానికి దూరంగా ఉండటంతో కుటుంబసభ్యులు వారిని కలవడానికి వస్తున్నారు.

# బాటిల్స్‌తో టైమ్ బాంబ్స్ చేయాలని వ్యక్తిని కోరిన మహిళ..

## తర్వాత ఏం జరిగిందంటే?

**లక్నో:** గాజు సీసాలతో టైమ్ బాంబ్స్ చేయాలని ఒక వ్యక్తిని మహిళ కోరింది.వాటిని తయారు చేసిన అతడు ఆమెకు అందజేసేందుకు బయలుదేరాడు. ఈ విషయం తెలిసిన పోలీసులు అతడ్ని అరెస్ట్ చేసి బాంబులు స్వాధీనం చేసుకున్నారు. ఆ వ్యక్తిని ప్రశ్నించిన తర్వాత ఆ మహిళను కూడా అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఇమ్రానా అనే మహిళ గాజు సీసాలతో నాలుగు టైమ్ బాంబులు తయారు చేయాలని తనకు తెలిసిన జావేద్‌ను కోరింది. మొత్తం రూ.40,000 ఇస్తానని చెప్పిన ఆమె అడ్వాన్స్‌గా రూ.10,000 చెల్లించింది.కాగా, గాజు బాటిళ్లలో పేలుడు పదార్థాలు, ఇనుప ముక్కలు, టైమర్ అమర్చిన జావేద్ నాలుగు బాంబులు తయారు చేశాడు. శుక్రవారం వాటిని ఇమ్రానాకు ఇచ్చేందుకు ఆమె వద్దకు బయలుదేరాడు. అయితే దీని గురించి నిఘా సమాచారం అందున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్) పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. జావేద్ వద్ద ఉన్న నాలుగు బాటిల్స్ టైమ్ బాంబులను స్వాధీనం చేసుకున్నారు. అతడ్ని ప్రశ్నించగా ఇమ్రానా తయారు చేయమని చెప్పిందన్నాడు. పటాకులు తయారు చేసే బంధువు వద్ద ఉండి బాంబు తయారీ గురించి తెలుసుకున్నానని, యూట్యూబ్ చూసి వాటిని తయారు చేసినట్లు చెప్పాడు.మరోవైపు మీరట్‌కు చెందిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం సాయంత్రం ముజఫర్‌నగర్ జిల్లాకు చెందిన ఇమ్రానాను అరెస్ట్ చేశారు. బాటిల్స్ టైమ్ బాంబులు ఎందుకు తయారు చేయించిందో అన్నదానిపై ప్రశ్నించారు.



# ఐసిస్ ఉగ్రవాదులకు అడ్డాలుగా మారిన ఆఫ్రికన్ దేశాలు

**న్యూఢిల్లీ :** 'ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా ఉగ్రవాద సంస్థ ఆఫ్రికా దేశాల్లో తన ప్రాబల్యాన్ని మరింత పెంచుకుంటోంది. ఏటికేడు కొత్త స్థావరాలను ఏర్పాటు చేసుకుంటోంది. ఏం డ్లుగా ఆకలితో అలమటిస్తూ అల్లకల్లోలంగా మారిన పశ్చిమ ఆఫ్రికా దేశాలు ఇప్పుడు ఐసిస్‌కి అనువైన గమ్యస్థానాలయ్యాయి. ఐసిస్ కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయి.ప్రస్తుతం పశ్చిమాఫ్రికా దేశాలు పేదరికం, ఆకలితోపాటు అంతర్యుద్ధంతో తల్లడిల్లుతున్నాయి. నైగర్, మాలి, బుర్కినాఫాసో లాంటి పశ్చిమాఫ్రికా దేశాలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితులను ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు తమకు అనుకూలంగా మార్చుకుని స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.పశ్చిమాఫ్రికా దేశాల్లో నెలకొన్న రాజకీయ అస్థిరతతోపాటు, అక్కడ ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద స్థావరాలు పెరుగుతుండటం ముప్పుగా పరిణమించిందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఐసిస్ ఉగ్రవాదులు పశ్చిమాఫ్రికాలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని ఇతర దేశాల్లో దాడులకు కుట్రలు చేస్తున్నారని నిఘా వర్గాల ద్వారా తెలిసిందని పేర్కొంది.



# అయోధ్యకు వెళ్లే రామభక్తులు ఈనెల 20న భువనగిరి రైల్వే స్టేషన్ చేరుకోవాలి

**– నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 18. (క్విక్ టుడే ) :** అయోధ్యకు వెళ్లే రామ భక్తులు ఈనెల 20 మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకు భువనగిరి రైల్వే స్టేషన్ కు చేరుకోవాలని బిజెపి నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ కోరారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని నల్లగొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, కోదాడ, హుజూర్నగర్, దేవరకొండ, సూర్యాపేట, నియోజకవర్గ ల నుండి 1344 మంది రైల్వే టికెట్స్ బుక్ చేసిన వారు ముందుగా చేరుకోవాలని కోరారు. మంగళవారం 4 గంటలకు రైలు ఉన్నందున, ప్రతి టికెట్ బుక్ చేసుకున్న రామభక్తులు 2 గంటల ముందుగానే, మధ్యాహ్నం 2 గంటల వరకే భువనగిరి రైల్వే స్టేషన్ కు చేరుకోవాలని కోరారు. అయోధ్య దర్శనానికి వెళ్లే శ్రీరామ భక్తులు అక్కడి చలి వాతావరణం దృష్టిలో ఉంచుకొని మంకీ క్యాప్, షటర్లు, ఉన్ని దుస్తులు వెంట తీసుకొని రావాలని సూచించారు. రామభక్తులు అందరూ ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని కోరారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకు కచ్చితమైన సమయంలోగా భువనగిరి రైల్వే స్టేషన్ కు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు..

# మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగింత

**- వైద్య సేవలు అందించి మానవత్వం చాటుకున్న టూ టౌన్ ఎస్ఐ నాగరాజు**




**నల్లగొండ టౌన్. ఫిబ్రవరి 18 (క్విక్ టుడే ) :** మతిస్థిమితం కోల్పోయిన సాయి అనే వ్యక్తి నల్లగొండ పట్టణంలో సంచరిస్తూ ఆదివారం కరెంటు వైరు ముట్టుకొని కరెంట్ షాక్ కు గురయ్యాడు, రోడ్డు వెంట వచ్చే పబ్లిక్ ని ఇబ్బందికి గురి చేస్తుండంతో మానవత్వంతో తక్షణమే స్పందించిన నల్లగొండ టూ టౌన్ ఎస్.ఐ నాగరాజు వెంటనే అన్నపూర్ణ సేవాసమితి వారికి సమాచారం అందించారు. అతడి పూర్తి వివరాలు తెలుసుకుని, వారికి ఆసుపత్రిలో వైద్య సేవలు అందించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వీరిని కుటుంబ సభ్యులకు అప్పజెప్పడానికి సహకారం అందించిన సిఐ రాజశేఖర్ రెడ్డి, జమిందార్ షంషుద్దిన్, మహాంతి, బొడ్డుపల్లి ముఖేష్, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు ప్రసాద్, రాథోడ్, ధరావత్ క్రాంతి, పగిళ్ళ రాము, గణేష్ అందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఛత్రపతి శివాజీ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**- శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రజలు కార్యదర్శి ఏ సుదర్శన్**




**అంబర్‌పేట, క్విక్ టుడే :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని అధికారం గా నిర్వహించాలని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రజలు కార్యదర్శి ఏ సుదర్శన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 19 చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా అధికారకంగా సెలవు దినం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం నారాయణగూడలో స్కూల్ పిల్లలతో శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమం లో భాగంగా శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలని ప్రతి స్కూల్లో ప్రతి కాలేజీలో యువత శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని స్కూల్ పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో శివసేన రాష్ట్ర అధికార ప్రతినిధి గౌట్ గణేష్, పద్మ నవీన్ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# పంజాబ్‌లో వేర్వేరుగా పోటీకి ఆప్, కాంగ్రెస్‌ల మధ్య అవగాహన

## : అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ:**రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పం జాబ్‌లో వేర్వేరుగా పోటీ చేసేందుకు కాం గ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మధ్య పరస్పర ఒప్పందం కుదిరిందని ఢిల్లీ సీఎం, ఆప్ చీఫ్ అర ఓవింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. ఢిల్లీలో సీట్ల సర్దుబాటుపై ఇరు పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయని అన్నారు.కేజ్రీవాల్ ఆది వారం కాంగ్రెస్ నేత, ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వి నివాసానికి వెళ్లి విందు భేటీలో పాల్గొన్నారు. పంజాబ్‌లో కాంగ్రెస్, ఆప్ వేర్వేరుగా పోటీ చేయడం పట్ల విభేదాలేమీ తలెత్తబోవని అన్నారు. పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్‌లు ప్రత్యర్థులుగా తలపడుతుండగా, ఈ రెండు పార్టీలు విపక్ష ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీలు కావడంతో ఈ వ్యవహారంపై కొద్ది వారాలుగా హాట్ డిబేట్ సాగుతోంది.అయితే ఢిల్లీలో ఆప్, కాంగ్రెస్‌ల మధ్య పొత్తు లేకు ంటే బీజేపీ సులభంగా విజయం సాధిస్తుందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు జాతీయ స్థాయిలో బీజేపీని ఓడించే లక్ష్యానికి కట్టుబడి ఉంటూనే తమ ప్రాబల్య ప్రాంతాల్లో పట్టును కొనసాగించాలని కేజ్రీవాల్ కొంతకాలంగా చెబుతూ వస్తున్నారు.

## కరీంనగర్ జిల్లాలో విషాదం..

# గిరాకీ లేక మరో ఆటో డ్రైవర్ మృతి



**కరీంనగర్ రూరల్:** ఫిబ్రవరి 18: రాష్ట్రంలో ఆటో డ్రైవర మరణాలు కొనసాగుతూనే ఉన్నాయి. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఫ్రీ జర్నీతో ఉపాధి కోల్పోయిన ఓ ఆటో డ్రైవర్ మనోవేదనతో కుప్పకూలాడు. దవాఖానకు తరలిస్తుండగా మార్గంమధ్యలో కన్నుమూశాడు. కుటుంబసభ్యుల తెలిపిన వివరాల ప్రకాంం..కరీంనగర్ జిల్లా దుర్శేడ్‌కు చెందిన పూదరి రమేశ్‌గౌడ్(40) 16 ఏండ్లుగా ఆటో నడుపుతూ వృద్ధులైన తల్లిదండ్రులు, భార్యాబిడ్డలను పోషించుకుంటున్నాడు.అయితే కాంగ్రెస్ సర్కారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటోలో జనాలు ఎక్కడం లేదు. దీంతో నెలవారి కిస్తీలు కూడా చెల్లించడంలేదు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకావడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఏడు గంటలకు ఛాతిలో నొప్పివస్తుందంటూ ఇంటిలోనే కుప్పకూలాడు. కుటుంబసభ్యులు గమనించి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో కన్నుమూశాడు.ఇంటి పెద్దదిక్కు మరణంతో తల్లిదండ్రులు లచ్చవ్వ, మల్లయ్య, భార్య స్వరూప, కొడుకులు అరుణ్, తరుణ్ బోరున విలపించారు. ఇగ మాకు దిక్కెవరూ అంటూ కన్నీరు మున్నీరయ్యారు. కాగా, రమేశ్‌గౌడ్ మరణానికి కాంగ్రెస్ సర్కారే బాధ్యత వహించాలని కరీంనగర్ చల్మెడ, దుర్శేడ్ ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. తక్షణమే రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని కోరారు.

# కరీంనగర్ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో శిశువు మాయం



**కరీంనగర్ :** కరీంనగర్ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో శిశువు మాయమైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బావుపేట్‌కు చెందిన నిర్మల అనే గర్భిణికి నెలలు నిండడంతో మూడు రోజుల క్రితం ఆస్పత్రిలో చేరింది. ఆదివారం ఉదయం పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. నిర్మల భర్త మనోజ్ రామ్.. పసిబిడ్డ వద్ద బంధువును ఉంచి బయటకు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి పసిపాప అదృశ్యమైంది. దీంతో నిర్మల దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ఓ మహిళ పసిబిడ్డను ఎత్తుకెళ్లిన దృశ్యాలు ఆస్పత్రి ముందున్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ ఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.బీహార్‌కు చెందిన మనోజ్ రామ్, నిర్మల బతుకుదెరువు కోసం బావుపేటకు కొన్నేండ్ల క్రితం వచ్చారు. బావుపేట వద్ద గ్రానైట్ క్వారీస్‌లో రామ్ దంపతులు కూలీలుగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇక పసిబిడ్డ అదృశ్యం కావడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# బీజేపీ చీఫ్ జేపీ నడ్డా పదవీ కాలం పొడిగింపు 2024



**న్యూఢిల్లీ:**బీజేపీ చీఫ్ జేపీ నడ్డా పదవీ కాలాన్ని ఈ ఏడాది జూన్ వరకూ పొడిగించారు. ఈ ఏడాది జనవరిలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నిర్ణయం ప్రకటించగా తాజాగా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం ఆమోదించింది. జేపీ నడ్డా స్వయంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని పార్టీ ఆయనకు కట్టబెట్టింది.ఈ నిర్ణయాలకు ఆ తర్వాత పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోద ముద్ర వేయాల్సి ఉంటుంది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాలు, ప్రచార పర్వం వంటి అంశాలపై వేలాది మంది పార్టీ సభ్యుల సమక్షంలో చర్చ చేపట్టారు. 2019లో పార్టీ చీఫ్ అమిత్ షా కేంద్ర మంత్రి పదవిలో ఉండగా జేపీ నడ్డా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు చేపట్టారు. 2020లో పార్టీ పూర్తికాల అధ్యక్ష బాధ్యతలను జేపీ నడ్డా చేపట్టారు.ఇక పార్టీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా పదవీ కాలాన్ని ఈ ఏడాది జూన్ వరకూ పొడింగించారు. జేపీ నడ్డా నాయకత్వంలో బీజేపీ పలు రాష్ట్రాల్లో ఘన విజయాలు సాధించిందని, కొన్ని రాష్ట్రాల్లో గణనీయ సంఖ్యలో తమ ఎమ్మెల్యేలు గెలుపొందారని నడ్డా పదవీకాలం పొడిగింపును ప్రకటిస్తూ అమిత్ షా ఇటీవల ప్రస్తావించారు. ఇక రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 370కి పైగా స్థానాలు, ఎన్డీయే 400పైగా స్దానాల్లో గెలుపొందుతుందని జేపీ నడ్డా ధీమా వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో వింత దొంగతనం..

## అసెంబ్లీ సాక్షిగా మ్యాన్ హెూల్స్ దొంగతనం



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో వింత దొంగతనం జరిగింది. ఆఖరికి మ్యాన్ హెూల్స్‌పై ఉన్న మూతలను కూడా వదలటం లేదు దొంగలు. గన్ పార్కులోని అమర వీరుల స్థూపం ముందు ఉన్న మూడు మ్యాన్ హెూల్స్ పై మూతలను దొంగలు ఎత్తుకెళ్లారు. 30 కిలోల పైనే బరువు ఉన్న ఐరన్ మ్యాన్ హెూల్స్ మూతలను అపహరించారు. ఈ ఘటనపై గన్‌పార్కు వద్ద ఉండే సెక్యూరిటీ సిబ్బంది సైఫాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చినూక్ హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య..

# ఎమర్జెన్సీ ల్యాండింగ్



**చండీగఢ్:** ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్)కు చెందిన చినూక్ హెలి కాప్టర్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. పంజాబ్‌లోని బర్నాలాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం గాలిలో ఎగురుతున్న చినూక్ హెలి కాప్టర్ ఒక మైదానంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యిందని భారత వైమా నిక దళం తెలిపింది. సాంకేతిక సమస్య కారణంగా ముందు జాగ్రత్త కోసం పంజాబ్‌లోని బర్నాలా సమీపంలో ల్యాండింగ్ చేసినట్లు పేర్కొంది. ఆ హెలికాప్టర్, అందులోని సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించింది. రికవరీ బృందం సంఘటనా స్థలానికి చేరుకుందని ఎయిర్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. సాంకేతిక లోపం కారణాలపై దర్యాప్తు చేస్తామని చెప్పారు.కాగా, ఇంజిన్‌లో మంటల కారణంగా చినూక్ హెలికాప్టర్ల వినియోగాన్ని అమెరికా ఆర్మీ 2022లో నిలిపివేసింది. దీంతో ఈ నిర్ణయం గురించి వివరణ ఇవ్వాలని చినూక్ తయారీ సంస్థ బోయింగ్‌ను భారత్ కోరింది. అయితే భారత వైమానిక దళం నిర్వహిస్తున్న చినూక్ హెలికాప్టర్లలో ఎలాంటి సమస్యలు లేవనిబోయింగ్ ఇండియా చీఫ్ సలీల్ హుప్టే తెలిపారు.

# తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే

## : నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని గిల్లితే రాష్ట్రంలో బీజేపీ నేతలకు నొప్పి లేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్, కేసీఆర్ మీద బురదజల్లిన బీజేపీ కాంగ్రెస్‌ను హామీల విషయంలో ఎందుకు ప్రశ్నించడం లేదని నిరంజన్ రెడ్డి అడిగారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఉచిత బస్సు తప్ప 72 రోజులలో కొత్తగా రాష్ట్రంలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలు, హామీలకు పరిష్కారం లేదు.. ప్రత్యామ్నాయం లేదు. గత ప్రభుత్వం ఏం చేసింది..? అంతకన్నా ఏం మెరుగ్గా చేస్తాం అన్నది ప్రభుత్వం చెప్పకపోవడం విచారకరం. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సంబంధించి బడ్జెట్‌లో సరిపడా కేటాయింపులు లేవు. 72 రోజులలోనే గ్యారంటీల అమలు సాధ్యం కాదని బడ్జెట్ ద్వారా తేల్చిచెప్పిందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.హరీశ్‌రావు జవాబులకు తట్టుకోలేకపోయారు..మేడిగడ్డలో మూడు పిల్లర్ల కుంగుబాటును భూతద్దంలో చూపి గత ప్రభుత్వ తొమ్మిదిన్నరేళ్ల పాలనను బద్నాం చేసే ప్రయత్నం జరుగుతున్నదని మాజీ మంత్రి మండిపడ్డారు. హరీష్ రావు జవాబులకు కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి తట్టుకోలేకపోయారు. అందుకే అసెంబ్లీలో అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. సాంప్రదాయాలకు భిన్నంగా ఇరిగేషన్ చర్చకు ఇతర శాఖల మంత్రులు స్పందించడం విడ్డూరం అని పేర్కొన్నారు.రైతుభరోసా అమలు చేస్తారా ? చేయరా ?15 నెలల క్రితం హిమాచల్, 8 నెలల క్రితం కర్ణాటకలో, 72 రోజుల క్రితం తెలంగాణలో.. 10, 5, 6 గ్యారంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో విఫలమయిందని ధ్వజమెత్తారు. తొమ్మిదేళ్ల తర్వాత రాష్ట్రంలో తిరిగి కరంటు కోతలు మొదలయ్యాయి. మూడెకరాలకు మించి రైతుబంధు ఇంత వరకూ ఇవ్వలేదు. రైతుభరోసా అమలు చేస్తారా ? చేయరా ? ఇచ్చిన మాట ప్రకారం ఎకరాకు రూ.15 వేలు ఇవ్వడం మీద ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఏ చర్యకైనా, విచారణకైనా బీఆర్ఎస్ సిద్దంకాళేశ్వరాన్ని అడ్డు పెట్టుకుని తప్పించుకునే ప్రయత్నంలో కాంగ్రెస్ ఉన్నదని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై అత్యున్నతస్థాయిలో విచారణ జరిపించండి. ప్రభుత్వం మీ చేతిలోనే ఉన్నది. ఏ చర్యకైనా, విచారణకైనా బీఆర్ఎస్ సిద్దం. బీఆర్ఎస్ మీద కక్ష్యతో రైతులకు వచ్చే నీళ్ల విషయంలో అన్యాయం చేయవద్దు. కాళేశ్వరం కింద ఉన్న రిజార్వయర్లు, టన్నెళ్లను వాడుకునేందుకు అవకాశం ఉన్నదని నిరంజన్ రెడ్డి తెలిపారు.చేతనైతే కొత్త మెడికల్ కళాశాల కొడంగల్‌లో పెట్టాలి..కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ల సరఫరా విషయంలో స్పష్టత లేదు. పేర్లు మారుస్తారా ? ఏం చేస్తరో ప్రజలకు అందాల్సినవి అందేలా చూడండి. ఆలేరు మెడికల్ కళాశాల కొడంగల్‌కు తరలించడం పద్ధతి కాదు. చేతనైతే కొత్త మెడికల్ కళాశాల కొడంగల్‌లో పెట్టాలి. వెనకబడ్డ కొడం గల్ అభివృద్ధిని మేము ఖచ్చితంగా హర్షిస్తాం అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.కాంగ్రెస్ నేతల భౌగోళిక పరిజ్ఞానానికి దండాలువనపర్తి రాజులు కట్టిన సరళాసాగర్ ప్రాజెక్టు నిజాం రాజులు కట్టారని నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటారు. శబరి నదికి తెలంగాణకు, కాళేశ్వరానికి అస్సలు సంబంధం లేదు. గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలన్న దుగ్ధతో ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. కాంగ్రెస్ నేతల భౌగోళిక పరిజ్ఞానానికి దండాలు. తెలంగాణ ప్రతి ఇంచు మీద కేసీఆర్‌కు అవగాహన ఉన్నది. అందుకే గత పదేళ్లలో తెలంగాణను అభివృద్ధి చేశారు. గ్యారంటీల అమలు మీద ప్రజలకు ప్రభుత్వం జవాబు చెప్పాలి. రైతుబంధు, రైతుభీమా, నీళ్లు, కరంటు, వరి ధాన్యం, పంటల కొనుగోళ్లు, వరి ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్‌పై కచ్చితంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం. వరి ధాన్యానికి రూ.500 బోనస్ విషయంలో మాటతప్పితే విడిచిపెట్టేది లేదని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు.

# పెళ్లి కోసం ఊరేగింపుగా బయలుదేరిన వరుడు..

## మార్గ మధ్యలో పోలీస్ పరీక్షకు హాజరు

**లక్నో:** పెళ్లి కోసం ఊరేగింపుగా బయలుదేరిన వరుడు మార్గమధ్యలో ఒక చోట ఆగాడు. అక్కడి సెంటర్‌లో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు హాజరయ్యాడు. దీంతో అతడి అంకితభావం పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది ఆశ్చర్యపోయారు. ఆ వరుడ్ని వారంతా ప్రశంసించారు. ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. ప్రశాంత్ యాదవ్ వివాహం ఆదివారం సాయంత్రం జరుగనున్నది. దీంతో తన బంధువులతో కలిసి ముధారి నుంచి బండాకు ఊరేగింపుగా బయలుదేరాడు. అయితే మార్గ మధ్యలోని మహెూబా వద్ద కానిస్టేబుల్ పరీక్షా కేంద్రం ఉంది. దీంతో తలపాగాతో పెళ్లి దుస్తుల్లో ఉన్న ప్రశాంత్ ఆ పరీక్షా కేంద్రం వద్ద పెళ్లి ఊరేగింపును ఆపాడు. లోనికి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచాడు.

కానిస్టేబుల్ నియామకం కోసం నిర్వహించిన పరీక్షకు హాజరయ్యాడు.కాగా, వరుడు ప్రశాంత్ తీసుకున్న ఈ నిర్ణయానికి ఆ పరీక్షా కేంద్రం వద్ద ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది ఆశ్చర్యపోయారు. పోలీస్ కావాలన్న అతడి అంకితభావం, లక్ష్యం పట్ల చిత్తశుద్ధికి ముగ్ధులయ్యారు. వరుడి గెటప్‌లో ఉన్న ప్రశాంత్‌ను ప్రశంసించిన కొందరు పోలీస్ అధికారులు అతడితో ఫొటోలు దిగారు.మరోవైపు దేశానికి సేవ చేయాలన్నది తన లక్ష్యమని వరుడు ప్రశాంత్ తెలిపాడు. అలాగే జీవిత ఆశయాలను సాధించే అవకాశాల విషయంలో ఎప్పుడూ రాజీ పడవద్దని సూచించాడు. వేడుకల కంటే జీవితంలో స్థిరపడేందుకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో ముఖ్యమని అన్నాడు. అందుకే సాయంత్రం తన పెళ్లి జరుగాల్సి ఉండగా మార్గ మధ్యలో




ఉన్న పరీక్షా కేంద్రానికి హాజరై కానిస్టేబుల్ పరీక్ష రాయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు.

# ఇంటి యజమానురాలి నుంచి అసాధారణ అభ్యర్థన..

## సోషల్ మీడియాలో సహాయం కోరిన విద్యార్థి

**న్యూఢిల్లీ:** స్నేహితులతో కలిసి షేరింగ్ అద్దె ఇంట్లో ఉంటున్న ఎంబీబీఎస్ విద్యార్థికి ఇంటి యజమానురాలి నుంచి అసాధారణ అభ్యర్థన వచ్చింది. తన కుమార్తెను ఆ ఫ్లాట్‌లోని ఒక గదిలో ఉంచాలని, నీట్ పరీక్ష ప్రిపరేషన్‌కు సహకరించాలని ఆమె కోరింది. దీంతో ఏం చేయాలో తోచని అతడు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేశాడు. సలహాలు ఇచ్చి సహకరించాలని అందులో కోరాడు. సచిన్ ఎంబీబీఎస్ చివరి ఏడాది చదువుతున్నాడు. మరో ఇద్దరితో కలిసి ఢిల్లీలో మూడు బెడ్ రూమ్‌లున్న అద్దె ఫ్లాట్‌లో ఉంటున్నాడు.కాగా, ఫ్లాట్ యజమానురాలు ఇటీవల అసాధారణ అభ్యర్థన చేసింది. నీట్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న తన కుమార్తె ఆ ఫ్లాట్‌లోని ఒక రూమ్‌లో ఉంటుందని చెప్పింది. అలాగే సచిన్ చదువుతున్న కాలేజీలో అడ్మిషన్ పొందేందుకు, ఆమె ప్రిపరేషన్‌కు సహకరించాలని మెసేజ్ ద్వారా కోరింది. ఇంటి యజయానురాలు చేసిన ఈ అభ్యర్థనపై సచిన్ షాక్ అయ్యాడు. ఏ నిర్ణయం తీసుకోవాలో తెలియక తన సమస్యను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. 'నేనేం చేయాలి? ఇంటి అద్దె తగ్గించమని ఆమెను అడగాలా?' అని ప్రశ్నించాడు.మరోవైపు సచిన్ పోస్ట్‌పై నెటిజన్లు స్పందించారు. అనేక మంది పలు సలహాలు ఇచ్చారు. ఆడ, మగ కలిసి ఉంటే వచ్చే ఇబ్బందులు, తలెత్తే పరిస్థితులు, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగంపై చాలా మంది హెచ్చరించారు. తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పాలని, తెలివిగా తప్పించుకోవాలని, ఆ ఇంటిని ఖాళీ చేయాలని కొందరు, అద్దె తగ్గింపుపై ఇంటి యజమానురాలితో చర్చించాలని మరి కొందరు సూచించారు. తగిన నిర్ణయం తీసుకోవాలని, జాగ్రత్త వహించడం ఎంతో మంచిదని కొందరు హితవు కలిపారు. దీంతో ఎవరి



సూచన ఫాలో కావాలో తెలియక సచిన్ గందరగోళంలో పడ్డాడు.

## మార్చి 5న భారత్ మార్కెట్లోకి

# మిడ్ రేంజ్ ఫోన్ నథింగ్ ఫోన్ 2ఏ..

## ఇవీ డిటైల్స్..!

**హైదరాబాద్ :**ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ నథింగ్ తన మిడ్ రేంజ్ నథింగ్ ఫోన్ 2ఏ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరి ంచేం దుకు ముహూర్తం ఖరారు చేసింది. భారత్‌తోపాటు గ్లోబల్ మార్కెట్లలో ఈ ఫోన్ ఆవిష్కరిస్తారు. నథింగ్ ఫోన్ కంటే తక్కువ ధరకే లభిస్తుందని భావిస్తున్నారు. నథింగ్ ఫోన్ 2ఏ ఫోన్ ధర రూ.30 వేల నుంచి ప్రారంభం కావచ్చునని తెలుస్తున్నది.నథింగ్ ఫోన్ 2ఏ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతో 6.7-అంగుళాల ఫుల్ హెచ్డీం ఓలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం ఫ్రంట్‌లో



పంచ్ హెూల్ కటౌట్ ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7200 ప్రాసెసర్ తో వస్తున్న ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ నథింగ్ ఓఎస్ 2.5 కస్టమ్ స్కిన్ ఆధారంగా పని చేస్తుంది.డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటుందీ నథింగ్ ఫోన్ 2ఏ . 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 50-మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32 మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటుంది.నథింగ్ ఫోన్ 2ఏ ఫోన్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్, 12జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్‌లో అందుబాటులో ఉంటుందని తెలుస్తున్నది. 45 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. 5జీ, 4జీ, 3జీ, 2జీ, వై-ఫై, జీపీఎస్, ఎన్ఎఫ్‌సీ, బ్లూ టూత్, యూఎస్బీ టైప్-సీ చార్జింగ్ పోర్ట్, ఆడియో జాక్ కనెక్టివిటీ కలిగి ఉంటది.

# టాటా పంచ్ వేరియంట్లు డిస్ కంటిన్యూ..

# ఇదీ అసలు కథ..!

**న్యూఢిల్లీ :** దేశీయ ఆటోమొబైల్ కంపెనీల్లో టాటా మోటార్స్ ఒకటి.. దేశంలోనే అత్యంత పాపులర్ మోడల్ ఎస్‌యూవీల్లో టాటా పంచ్ కూడా ఉంది. టాటా పంచ్ విషయమై టాటా మోటార్స్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకు తయారు చేస్తున్న 10 వేరియంట్ల పంచ్ మోడల్ కార్లను తొలగించనున్నది. వాటి స్థానే క్రియేటివ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, క్రియేటివ్ ఫ్లాగ్ షిప్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, క్రియేటివ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్లను మార్కెట్లో ప్రవేశ పెట్టింది. డిస్ కంటిన్యూ చేస్తున్న టాటా పంచ్ కార్లలో కామో అడ్వెంచర్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అడ్వెంచర్ రిథం మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అడ్వెంచర్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, కామో అకంప్లిష్డ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అడ్వెంచర్ రిథమ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, కామో అకంప్లిష్డ్ డాజిల్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అకంప్లిష్డ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, కామో అకంప్లిష్డ్ డాజిల్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, క్రియేటివ్ డ్యుయల్ టోన్, క్రియేటివ్ ఫ్లాష్ షిప్ ఎంటీ డ్యుయల్ టోన్ వర్షన్ వేరియంట్లు ఉన్నాయి. టాటా పంచ్ క్రియేటివ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ధర రూ.8.85 లక్షలు (ఎక్స్ షోరూమ్), క్రియేటివ్ ఫ్లాగ్‌షిప్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ రూ.9.60 లక్షలు (ఎక్స్ షోరూమ్), క్రియేటివ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.45 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతాయి. ఇటీవలే టాటా మోటార్స్ తన టాటా పంచ్ కారు ధరలు పెంచేసింది. దీని ప్రకారం వివిధ రకాల వేరియంట్ల ధరలు రూ.17 వేలు పెరిగాయి. ప్రస్తుతం టాటా పంచ్ కారు ధర రూ.6.13 లక్షల నుంచి రూ.10.20 లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) పలుకుతున్నాయి.

హ్యుండాయ్ ఎక్స్‌సె ంట్, సిట్రోన్ సీ3, రెనాల్ట్ కైగర్, నిసాన్ మ్యాగ్నైట్, మారుతి సుజుకి ఫ్రాంక్, మారుతి సుజుకి ఇగ్నిస్ మోడల్ కార్లతో టాటా పంచ్ పోటీ పడుతుంది. 2021 అక్టోబర్‌లో టాటా పంచ్ కారు తొలిసారి భారత్ మార్కెట్లో ఆవిష్కరించారు. గతేడాది ఆగస్టులో ట్విన్ సిలిండర్




టెక్నాలజీతో పంచ్ ఐసీఎన్జీ కారు ఆవిష్కరించారు. మైక్రో ఎస్‌యూవీ కార్ల సెగ్మెంట్లో ట్విన్ సిలిండర్ టెక్నాలజీ ఐసీఎన్జీ కారు 'టాటా పంచ్' అత్యంత చౌక. దీని ధర రూ.7.22 లక్షల నుంచి ప్రారంభం అవుతుండగా, కిలో సీఎన్జీపై 26 కి.మీ మైలేజీ ఇస్తుంది. అత్యంత చౌక కారు టాటా పంచ్ ఐసీఎన్జీ 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ కలిగి ఉంటుంది.

# భారత్ మార్కెట్లోకి అప్ డేటెడ్

## కవాసాకీ జడ్650ఆర్ఎస్ బైక్..

**న్యూఢిల్లీ :** ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ కవాసాకీ భారత్ మార్కెట్లోకి అప్ డేటెడ్ వర్షన్ కవాసాకి జడ్650ఆర్ఎస్ మోటారు సైకిల్‌ను ఆవిష్కరించింది. దీని ధర రూ.6.99 లక్షలు (ఎక్స్ షోరూమ్) గా నిర్ణయించింది. ఈ మిడిల్ వైట్ మోటారు సైకిల్ మోడర్న్, క్లాసిక్ ఎలిమెంట్స్‌తో కలిసి వస్తున్నది. కవాసాకీ జడ్650ఆర్ఎస్ మోటారు సైకిల్ 2-మోడ్ ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్ కలిగి ఉంటుంది. బురద రోడ్లపై ప్రయాణిస్తున్నప్పుడు బైక్ జారిపోకుండా ఈ సిస్టమ్ నివారిస్తుంది. బెనెల్లి లియోన్సినో 500, హెూండా సీఎల్500 స్క్రాంబ్లర్, ట్రయంఫ్ స్ట్రీట్ ట్విన్, డుకాటీ స్క్రాంబ్లర్ 800 మోటారు సైకిళ్లతో కవాసాకీ జడ్650 ఆర్ఎస్ మోటారు సైకిల్ పోటీ పడుతుంది. ట్యూబులర్ డైమండ్ ఫ్రేమ్‌తో రూపుదిద్దుకున్న కవాసాకీ జడ్650ఆర్ఎస్ మోటార్ సైకిల్ రౌండ్ హెడ్ ల్యాంప్స్, సింగిల్ పీస్ సీట్, సెమీ అనలాగ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ కలిగి ఉంటుంది. భారత్ మార్కెట్లో సింగిల్ కలర్ %--% మెటాలిక్ మ్యాట్టె కార్బన్ గ్రే రంగులో లభిస్తుంది. కంఫర్టబుల్ రైడింగ్ కోసం టెలిస్కోపిక్ ఫోర్క్స్ జత చేస్తారు. వీటి వల్ల 125ఎంఎం వరకూ ప్రయాణించవచ్చు. రేర్ లో మోనోసాక్ అబ్జార్బర్ వల్ల 130 ఎంఎం వరకూ వెళ్లొచ్చు. ఫ్రంట్‌లో 272 ఎంఎం డ్యుయల్ డిస్క్ బ్రేక్, రేర్‌లో 186 ఎంఎం సింగిల్ డిస్క్ బ్రేక్ ఉంటాయి. 17-అంగుళాల గోల్డెన్ అల్లాయ్ వీల్స్‌తో ఈ బైక్ నడుస్తుంది. కవాసాకి జడ్650ఆర్ఎస్ మోటారు సైకిల్ ఇంజిన్ 649సీసీ లిక్విడ్ కూల్డ్, పారలల్ ట్విన్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఇది 8000 ఆర్పీఎం వద్ద గరిష్టంగా 67 బీహెచ్పీ, 6700 ఆర్పీఎం వద్ద గరిష్టంగా 64ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 6-స్పీడ్ డ్యూటీ గేర్ బాక్స్, అసిస్ట్ అండ్ స్లిప్ క్లచ్ కలిగి ఉంటుంది. నింజా 650,



వెర్షన్ 650 మోటారు సైకిళ్లలోనూ ఇదే ఇంజిన్ అమర్చారు.

# ఎల్ఐసీ.. టీసీఎస్ సహా ఆరు సంస్థల ఎం-క్యాప్

## రూ.71,414 కోట్లు లాస్ ఇలా..!

**న్యూఢిల్లీ :** గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లలో టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థలు తమ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.71,414 కోట్లు కోల్పోయాయి. వాటిల్లో భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) భారీగా నష్టపోయాయి. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), టాటా కన్సల్టెన్సీ సర్వీసస్ ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్ యూఎల్), భారతీ ఎ యిర్ టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.71,414.03 కోట్లు కోల్పోయాయి. మరోవైపు భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఇన్ఫోసిస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి రూ.62,038.86 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ పెంచుకున్నాయి. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 831.15 పాయింట్లు (1.16శాతం) నష్టపోయింది. ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.26,217.12 కోట్లు పతనంతో రూ.6,57,420.26 కోట్ల వద్ద నిలిచింది. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.18,762.61 కోట్లు నష్టపోయి రూ.14,93,980.70 కోట్ల




వద్ద స్థిర పడింది. ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.13,539.84 కోట్ల పతనంతో రూ.5,05,092.18 కోట్ల వద్ద నిలిచింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.11,548.24 కోట్లు కోల్పోయి 5,58,039.67 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.703.60 కోట్ల నష్టంతో రూ.6,30,340.9 కోట్ల వద్ద ముగిసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ కరూ.642.62 కోట్ల పతనంతో రూ.19,76,493.92 కోట్ల వద్ద స్థిర పడింది. బిలియనీర్ ముకేశ్ అంబానీ సారధ్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్.. బుధవారం ట్రేడింగ్‌లో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో రూ.20 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ మార్క్ దాటిన తొలి సంస్థగా నిలిచింది. అదే రోజు రిలయన్స్ షేర్ తాజా 52 వారాల గరిష్టం రూ.2,968.40 కి చేరుకున్నది.

అంతకుముందు మంగళవారం కూడా రూ.20లక్షల కోట్ల ఎం-క్యాప్ మార్కును దాటినా.. ట్రేడింగ్ ముగిసే సమయానికి రూ.19.93 లక్షల కోట్ల వద్ద ముగిసింది. ఇదిలా ఉంటే భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపి టలైజేషన్ రూ.27,220.07 కోట్లు పెరిగి 6,73,585.09 కోట్ల వద్ద స్థిర పడింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.13,592.73 కోట్లు పెరిగి రూ.7,06,573.08 కోట్ల వద్ద ముగిసింది.

# దేశంలో ఎన్ని రకాల బ్యాంకులున్నాయో తెలుసా

**న్యూఢిల్లీ :** ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నిత్యం మనం బ్యాంకులపై ఆధారపడుతూనే ఉంటాం. మన దగ్గరున్న నగదును డిపాజిట్ల రూపంలో తీసుకునే బ్యాంకులు.. మన అవసరాల కోసం రుణాలనూ అందిస్తాయి. సేవింగ్స్, కరెంట్ ఖాతాల్లో నగదును దాచుకోవచ్చు. ఉద్యోగులకు జీరో బ్యాలెన్స్ అకౌంట్లుంటున్నాయి. బంగారం, ఇతర విలువైన నగలు, పత్రాలను లాకర్లలో భద్రపర్చుకోవచ్చు. సురక్షితమైన డిపాజిట్లకు వీలుంటుంది. వీటిపై వడ్డీని కూడా పొందవచ్చు. తక్కువ వడ్డీరేటుకే వ్యక్తిగత, గృహ, వాహన, వ్యాపార, విద్య, గోల్డ్ తదితర రుణాలనూ అందిస్తాయి. ముఖ్యంగా ఏటీఎంల ద్వారా నిరంతరం నగదును అందుబాటులో ఉంచుతాయి. డెబిట్, క్రెడిట్ కార్డులను జారీ చేస్తాయి. మరెన్నో లావాదేవీలు జరుపుతుంటాయి. ఫారిన్ ఎక్సేంజ్‌తో డీల్స్, వ్యవస్థలో ద్రవ్య సరఫరా, నియంత్రణ




బాధ్యతలుంటాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతీయ కేంద్ర బ్యాంకే.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థను పర్యవేక్షించడం, రెపో-రివర్స్ రెపో వడ్డీరేట్లను సవరిస్తూ నియంత్రించడం, తగు మార్గదర్శకాలను రూపొందించడం ఆర్బీఐ ప్రధాన విధులు. కొత్త బ్యాంకులకు లైసెన్సులు మంజూరు చేయడం, నిబంధనల్ని ఉల్లంఘించిన వాటిపై చర్యలు తీసుకోవడం కూడా ఆర్బీఐ చేస్తుంది. ప్రతీ రెండు నెలలకోసారి ద్రవ్యపరపతి విధాన సమీక్షల్ని చేపట్టి వివిధ సాధనాల ద్వారా బ్యాంకింగ్ సిస్టమ్‌లోని నగదు సరఫరాను క్రమబద్ధీకరిస్తుంది. ఇక బ్యాంకుల్లో ఏయే రకా లున్నా యంటే.. షెడ్యూల్డ్ బ్యాంకులుకమర్షియల్ బ్యాంకులే షెడ్యూల్డ్ బ్యాంకులు. ఇవి ఆర్బీఐ నియంత్రణలో పనిచేస్తాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1934లోని రెండో షెడ్యూల్‌లో వీటి ప్రస్తావన ఉన్నది. ఇక షెడ్యూల్డ్ బ్యాంకులను ప్రధానంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి ప్రభుత్వ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు, విదేశీ బ్యాంకులు.

# బోయింగ్ 737 విమానం..

## లగ్జరీ విల్లాగా మారిపోయిందిలా



ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఎల్లవేళలా సోషల్ మీడియాలో చురుగ్గా స్పందిస్తుంటారు. తన 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' ఖాతాలో ఆసక్తికర వీడియోను షేర్ చేశారు. ఒక వ్యక్తి విమానాన్ని సకల సౌకర్యాలతో విలాసవంతమైన విల్లా నివాసంగా డిజైన్ చేసిన వీడియో అది. ఇందులోనే డబుల్ బెడ్ రూమ్, వాష్ రూమ్, కారిడార్, స్విమ్మింగ్ పూల్ కూడా ఉంటాయి. 'కొందరికి తమ కలలను సాకారం చేసుకునే అదృష్టం ఉంటుంది. నేను ఆ విమానం విల్లాలో బస చేయడానికి తప్పక ప్రయత్నిస్తాను' అని ఆనంద్ మహీంద్రా క్యాప్షన్ పెట్టారు. బాలీలోని న్యాంగ్ న్యాంగ్ చ్ సమీపాన ఈ ఫ్లైట్ విల్లాను ఫెలిక్స్ డెమిన్ రూపొందించాడు. సర్వీసు పూర్తయిన బోయింగ్ 737 విమానాన్ని ఫెలిక్స్ డెమిన్ దీన్ని రూపొందించాడు. ఇందులో బసచేయాలంటే 7,000 డాలర్లు ఖర్చు చేయాలని తెలుస్తున్నది. వాస్తవానికి ప్రతి ఒక్కరూ విమానంలో ప్రయాణానికి కలలు కంటూ ఉంటారు. అటువంటిది విమానాన్నే ఆకర్యవంతమైన ఇల్లుగా మార్చుకున్నాడంటే ఆ వ్యక్తిని ఎలా పొగడాలో అర్థం కావట్లేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇంటర్నెట్ లో వైరలైన ఈ వీడియోకు ప్పటికే 6.4 లక్షలపై చిలుకు వ్యూస్, ఆరువేల కంటే ఎక్కువ లైక్స్ వచ్చాయి. సోషల్ మీడియా యూజర్లు ఇది కొంత అద్భుతమే, షేర్ చేసినందుకు ధన్యవాదాలు- ఇది చాలా ఆసక్తికరం, అమేజింగ్ అనే కామెంట్స్ చేశారు.

# నోవార్టిస్ ఇండియాలో రెడ్డీస్‌కు వాటా..

## మెజార్టీ వాటా కొనుగోలు యత్నాల్లో

## హైదరాబాదీ సంస్థ!




**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ ఫార్మా దిగ్గజం నోవార్టిస్ ఏజీ.. భారత్‌లో తన వ్యాపారాన్ని పూర్తిగా వదిలించుకోవాలని చూస్తున్నది. దీంతో ఇక్కడి సంస్థలో మెజార్టీ వాటాను విక్రయించడానికి సిద్ధమైంది. నోవార్టిస్ ఇండియాలో తనకున్న 70.68 శాతం వాటాను విక్రయించనున్నట్లు ప్రకటించిన మరుక్షణమే దేశీయ సంస్థలు ఈ వాటాను చేజిక్కించుకోవడానికి ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. ఇప్పటికే పలు సంస్థలు ఆసక్తి చూపగా.. తాజాగా ఈ జాబితాలోకి హైదరాబాదీ సంస్థ డాక్టర్ రెడ్డీస్ రేస్‌లోకి వచ్చింది. నోవార్టిస్‌కు చెందిన దేశీయ వ్యాపారాన్ని కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నట్లు రెడ్డీస్ వర్గాలు సూచనప్రాయంగా తెలిపారు. ఔషధాల పరిధిని మరింత విస్తరించడానికి, ప్రీమియం సెగ్మెంట్ వాటాను పెంచుకోవాలనే ఉద్దేశంతో సంస్థ ఉన్నది. నోవార్టిస్‌కు భారత్‌లో 8,100 మంది ఉద్యోగులు ఉన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.378.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. భారత్‌లో నోవార్టిస్ గ్రూపు..నోవార్టిస్ ఇండియా లిమిటెడ్, నోవార్టిస్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సర్వీసులు అందిస్తున్నది.

# లోక్‌సభ ఎన్నికల్లో అధిక సీట్లు గెలుచుకుంటాం

## : డీకే శివకుమార్




**న్యూఢిల్లీ :** కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఇచ్చిన గ్యారంటీలన్నింటినీ అమలు చేశామని రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి ఓటర్లు పట్టం కడతారని ఆశిస్తున్నామని కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నారు. ఆయన ఆదివారం బెంగళూర్‌లో జనస్పందన కార్యక్రమంలో పాల్గొ న్నారు. కర్నాటక ప్రజలు నిలకడైన తీర్పు వెల్లడిస్తారని, అసెంబ్లీ ఎన్నికల తరహాలో ఇప్పుడు వారు ఇంకా మెరుగైన రీతిలో ఓటు వేస్తారని వ్యాఖ్యానించారు. తాము అన్ని ఎన్నికల గ్యారంటీలను అమలు చేశామని, తాము ప్రజలకిచ్చిన వాగ్ధానాలను నిలుపుకున్నామని చెప్పారు.

ప్రధాని నరేంద్ర మోదీ మూడో సారి ప్రధానమంత్రి అవుతారని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ప్రస్తావించగా ఎన్నికల ఫలితాలు రానివ్వండి ఏమవుతుందో చూద్దామని వ్యాఖ్యా నిం చా రు. కర్నాటకలో ఈసారి తాము మెరుగైన సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ ఎంపీ డీకే సురేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. తాము హామీ ఇచ్చిన ఐదు గ్యారంటీలను అమలు చేశామని కర్నాటకలో అధిక సంఖ్యలో ఎంపీ సీట్లు దక్కించుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని కర్నాటక సీఎం సిద్ధరామయ్య శనివారం ఆరోపించారు. తమ ప్రభుత్వం దేశానికి కర్నాటక తరహా ప్రభుత్వ అభివృద్ధి మోడల్‌ను అందించిందని అన్నారు.

# సహకార రంగాన్ని నిర్వీర్యం చేసిన బీజేపీ




## ప్రభుత్వం : చాడ వెంకటరెడ్డి

**రాజన్న సిరిసిల్ల :** దేశంలోని సహకార రంగాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డివిమర్శించారు. సిరిసిల్ల పట్టణంలోని లహరి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల జిల్లా స్థాయి సదస్సుకు ఆయన ముఖ్య అథితిగా హాజరై, మాట్లాడారు. చారిత్రాత్మకమైన పోరాటాల ఫలితంగా మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ, లిఖిత పూర్వకంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించలేదని, ఆందోళన సందర్భంగా చనిపోయిన 700 మంది రైతు కుటుంబాలకు పరిహారం అందించలేదని మండిపడ్డారు. మోసపూరితంగా వ్యవహరిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పనిచేసే కార్మికులకు గడ్డపార, పారలు, చేతి పనిముట్లు ప్రభుత్వమే ఇవ్వాలని, 15 రోజులకోసారి వేతనాలు చెల్లించాలని, చనిపోయిన కార్మికుడి కుటుంబానికి రూ.10లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ